# సంక్షిప్త వార్తలు

2017 నవంబరు 3వ తేదీ శుక్రవారం నాడు లూయిస్ రష్మోర్ దంపతులు అమెరికా నుండి నేరుగా విశాఖపట్టణం మీదుగా కాకినాడ చేరుకొనిరి. రాబిన్ గూటం గారు వారిని విశాఖ విమానాశ్రయంలో కలసికొని కాకినాడకు తీసికొనివచ్చిరి. కాకినాడ సత్యవాణిలో జరుగు లెక్చర్‌షిప్ కొరకు వారు ముందుగా కాకినాడ చేరుకొనిరి. 4వ తేదీ శనివారం రిక్కీ గారు నడుపుచున్న చిల్డ్రన్ హోమ్‌లో యున్న బిడ్డలతో కలసి సముద్రతీరమున వారు సంతోషముతో గడపిరి.

2017 నవంబరు 7 నుండి 10వ తేదీ మధ్యాహ్నం వరకు కాకినాడ సత్యవాణి – క్రీస్తుసంఘ ఆలయము నందు గొప్ప బైబిలు లెక్చర్‌షిప్ జరిగెను మొదటి రోజు నుండియే జనులు తండోపతండములుగా వచ్చి హాజరై దేవుని వాక్యము నాలకించిరి. వి.బాబీ గారు (అమలాపురం), జి.తిమోతి పాల్ గారు (ద్వారపూడి), టి.జ్ఞాన సుధీర్ గారు (కాకినాడ), జాషువా గూటం గారు, వి. చిన్నయ్య గారు (కడలి) మరియు లూయిస్ రష్మోర్ గార్లు చక్కటి వాక్య సందేశములనిచ్చిరి. ముఖ్యముగా వి. చిన్నయ్య గారు అబద్ధబోధకులు చేయుచున్న మోసకరమైన క్రియలను గూర్చి సవిస్తరముగా బోధించగా వినిన వారందరు ఆయనను అభినందించిరి. ఆయన ప్రసంగము వాట్సాప్ ద్వారా వేలకొలది ప్రజలకు అందించబడెను.

రెండు, మూడు, నాలుగు దినములలో అమెరికా నుండి వచ్చిన యువదంపతులు జోసెఫ్ & మిషెల్‌మెక్ హార్టర్ గార్లు కూడా పాల్గొనిరి. జోసఫ్ గారు 22 సంవత్సరముల వయస్కుడే అయినను దైవగ్రంథము నుండి చక్కటి సందేశముల నందించిరి. లూయిస్ రష్మోర్ గారు మనకు బైబిలు లభించిన విధానము, తదితర అంశములను వివరించిరి. ప్రతిరోజు మధ్యాహ్నం మార్తరష్మోర్ గారు, మిషెల్ మెక్ హార్టర్ గారు స్త్రీలకు ప్రత్యేక తరగతులు నిర్వహించిరి.

లెక్చర్‌షిప్ జరిగిన 4 దినములలోను ఇంచుమించు 4800 హాజరై తమ పేర్లనమోదు చేసికొనిరి. స్థానిక సంఘము వచ్చిన వేలాదిమందికి రుచి, శుచికరమైన శాఖాహారము, మాంసాహారము, టీ, టిఫిన్లు సమృద్ధిగా సరఫరా చేసిరి. లెక్చర్‌షిప్ అయిన మరుసటి నాడే రష్మోర్ దంపతులు న్యూఢిల్లీ, పంజాబ్‌లలో

పరిచర్య నిమిత్తము బయలుదేరగా జోసఫ్ దంపతులు 20వ తేదీ వరకు రిక్కీగారితో యుండి పలుగ్రామములు, పట్టణములు దర్శించి సువార్త చాటిరి.

నవంబరు 14వ తేదీన పెద్దాపురం లెప్పర్ కోలనీలో రిక్కీ గారి ద్వారా నిర్మించబడిన ఆలయము రిక్కీగారి చేతులమీదుగా ఆవిష్కరించబడెను. ముఖ్యముగా లెప్పర్ కోలనీలో యున్న సోదరులు అత్యానందభరితులై రిక్కీగారికి దేవునికి కృతజ్ఞతలు చెల్లించిరి. పెద్దాపురం లెప్పర్ కోలనీలో సోదరులు జె.సుధాకర్ గారు ఆయన తండ్రి జాన్ గారు అనేక సంవత్సరములుగా సువార్త చాటుచు ఆ కోలనీలో క్రీస్తు కొరకు గొప్ప పనిచేయుచున్నారు. రిక్కీ గారు సహాయసహకారములతో ఆ ప్రాంతములో సువార్త మరింత విస్తరించునని సోదరులు ఆశాభావము వ్యక్తపరచిరి.

నవంబరు 20వ తేదీనాడు రిక్కీ గారు జపాన్‌లో సువార్త పని నిమిత్తము పయనమై ఆ దేశము చేరుకొనిరి. సత్యవాణి ద్వారా జరుగుచున్న ఆయాపనుల విషయమై ప్రార్థించమనవి.

RIN Regd. No. 69973/98
Postal Regd. No. AP/KD-02/2015-17

From :
SATYAVAKKU
P.O. Box 80, Kakinada - 533001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004